# అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలపై ఉక్కు పాదం

నందిగామ, మే 17, మేజర్ న్యూస్ :పట్టణంలోని అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ హేమమాలిని,టౌన్ ప్లానింగ్ అధికా



రులు ఉక్కు పాదం మోపుతున్నారు. పట్టణంలోని ఆరవ వార్డ్ యాదవ బావి వద్ద అనుమతికి మించి నిర్మిస్తున్న అక్రమ అపార్ట్మెంట్ అధికఫ్లోర్ నిర్మించడానికి వేసిన స్లాబ్ సెంట్రింగ్ ను టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు సిబ్బంది కూల్చి వేశారు.పట్టణంలో అక్రమంగా అనుమతులకు మించి అధిక ఫ్లోర్లను నిర్మిస్తే వాటిని కూల్చివేస్తామని బిల్డర్లను హెచ్చరించే విధంగా నేడు స్లాబ్ కూల్చివేతతో ప్రజలలో అపోహలు తొలగిపోయేలా మున్సిపల్ కమీషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలియజేశారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 18 మే 2024 పేజీలు 8


# డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు

**– విడుదల చేసిన ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి**
**– 98 శాతం ఉత్తీర్ణత**
**– ఐదు రోజుల్లో ఫలితాలు**
**– పునః మూల్యాంకనం కు 24 తుది గడువు**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ల డిగ్రీ ఆరవ సెమిస్టర్ రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల ఫలితాల ను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి శుక్రవారం విడుదల చేసారు. మొత్తం 8,827 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 8,687 మంది ఉత్తీర్ణులు అయ్యి 98.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే 1,250 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయగా 51.13 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ నెల 11 న పరీక్షలు పూర్తి కాగా ఐదు రోజుల రికార్డు



సమయం లో ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగం సిబ్బందిని ఉపకులపతి అభినందించారు. పునః మూల్యాంకనం కు దరఖాస్తు చేసుకొనే సప్లిమెంటరీ విద్యార్థులు ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల విభాగం అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, తరువాయి 2లో..

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా

# అప్రమత్తంగా ఉండాలి



**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ వి.సీ. హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు తో కలిసి రెవెన్యూ, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరిగిన దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎక్కడా కూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా గొడవలు గాని, దాడులు గాని ఎట్టి పరిస్థితులలో జరగకూడదని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో తహసిల్దారులు పోలీసు శాఖ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు శాంతి భద్రతలపై నివేదిక పంపాలన్నారు. ఎక్కడైనా హింసాత్మక సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించి నియంత్రించేందుకు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. వీఆర్వోలు వీఆర్ఏలు గ్రామాల్లో ప్రజలతో మమేకమై ఎటువంటి అలజడులు వచ్చే అవకాశం ఉన్న ఆరా తీయాలని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ జి. వెంకటేశ్వరరావు, మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ,గుడివాడ పెనమలూరు, పామర్రు రిటర్నింగ్ అధికారులు ఎం వాణి, పి వెంకటరమణ, జి బాలసుబ్రమణ్యం, పి.పద్మావతి, డి రాజు, శ్రీదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డిఎస్పీలు రమేష్ బాబు, నాగరాజు, తహసిల్దార్లు వీఆర్వోలు, వీఆర్ఏలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక శిబిరం

గన్నవరం, మే 17, మేజర్ న్యూస్:హజ్ యాత్రికుల కోసం గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రత్యేక శిబిరాన్ని సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ హజ్ యాత్ర శిబిరం నిర్వహణపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి 30వ



తేదీ వరకు గన్నవరం విమానాశ్రయం వద్ద గల కేసరపల్లి గ్రామంలోని దుర్గాపురం జివిస్టి రోడ్డు మార్గాన ఉన్న ఈద్గా జమా మసీదు వద్ద హజ్ యాత్రకుల కోసం ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా శానిటేషన్, సంచార మరుగుదొడ్లు, నీటి సరఫరా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్తు కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాట్లు అవసరమైన చోట్ల ఏర్పాటు చేయాలన్నారు.భూమి చదును, మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలన్నారు.యాత్రికులకు అవసరమైన వైద్య శిబిరాలను,108 అంబులెన్స్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. శిబిరం వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచాలన్నారు.శిబిరం చుట్టుపక్కల సీసీ.టీవీ కెమేరాలను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్లో హజ్ కమిటీ ప్రతినిధులు అబ్దుల్ ఖాదరు, అదనపు ఎస్పీ జి వెంకటేశ్వరరావు, గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, పంచాయతీరాజ్ ఏస్.ఈ. విజయ కుమారి, ఆర్ అండ్ బి ఇంజనీర్ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అధిక రక్తపోటును నియంత్రించండి

**–ఎక్కువ కాలం జీవించండి**
**–జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : శుక్రవారం ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి




గీతాబాయి తన కార్యాలయము నందు పట్టణంలోని ఆశా కార్యకర్తలకు కార్యాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి మాట్లాడుతూ అధిక రక్తపోటు లేదా బిపి ని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ఇది గుండె ఆరోగ్యం, స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం వంటి వాటిపై ప్రభావితం చూపిస్తుంది. మీ రక్తనాళాల్లో పీడనం తరువాయి 2లో..

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గన్నవరం, మే 17, మేజర్‌న్యూస్:గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి టౌన్ ఫీడర్ ఈ రోజు ఉదయం 9:00 నుంచి 13:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.



విద్యుత్ ఉండని ప్రాంతాలు కొత్తపేట, చెంచుల కాలనీ, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, ఆశ్రమం ఏరియా, హొటల్ పార్క్ ఎలైట్, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## రమేష్‌ను పరామర్శించిన బాలసౌర్లి, రవీంద్ర

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : స్వల్ప హార్ట్ స్ట్రోక్ కి గురైయి రమేష్ హాస్పిటల్ లో కోలుకుంటున్న కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ బందరు పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ని పరామర్శించిన



మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, తదితర నాయకులు.

## ఎంసెట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఉపకులపతి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఎంసెట్ పరీక్షా కేంద్రాలను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణీ పరిశీలించారు. ఎంసెట్ తొలిరోజు గురువారం మచిలీపట్నం ఎస్ వి హెచ్ ఇంజినీరింగ్ కళాశాల,



పెడన వాసవి ఇంజినీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలు మేరకు ఎంసెట్ పరీక్ష కేంద్రాలను ఉపకులపతి పరిశీలించారు. తొలిరోజు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు సంబంధించిన విద్యార్థులు హాజరయ్యారు.

## దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000/-లు అందజేత

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : గూడూరు మండలం మల్లవోలు ముదిరాజ్ పాలానికి చెందిన గంజాల నాగేశ్వరరావు అనే వ్యక్తి చనిపోయాడు ఆ వ్యక్తి దహన సంస్కారాల నిమిత్తం మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ 5,000 రూపాయలు సహాయం అందించింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, ప్రత్తిపాటి స్వామి, ముత్యాలు కార్తీకు తదితర ముదిరాజ్ పాలెం పెద్దలు పాల్గొన్నారు.



(మొదటిపేజీ తరువాయి)

## డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు

ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, సిడిసి డీన్ డా. రామశేఖర్ రెడ్డి, సహాయ ఆచార్యులు డా. ఎం బాబూ రెడ్డి, సూర్య కంప్యూటర్స్ సిబ్బంది, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక రక్తపోటును నియంత్రించండి

చాలా ఎక్కువగా ఉన్నప్పుడు అంటే 140/90 కంటే ఎక్కువ ఉంటే అధిక రక్తపోటు కింద లెక్కిస్తారు. మీ రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవటం మీ జీవితంలో భాగంగా చేసుకోవాలి. ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహారము తీసుకోవడం, ఆల్కహాల్ ను పొగాకు వంటి వాటిని మానివేయటం, ఒత్తిడి లేని జీవితాన్ని అలవాటు చేసుకోవటం వలన అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవడం జరుగుతుందన్నారు.. ఒత్తిడి తో కూడిన జీవనశైలి, పనిలో శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ ఆలోచించటం, కూర్చున్న చోటే పని చేయటంతో ఆనారోగ్యపరమైన ఇబ్బందులు రావడంతో పాటుగా బరువు పెరిగి అనేక వ్యాధులకు గురి అవుతుంటారు. వాటిలో ముఖ్యమైనది బిపి. ప్రస్తుత కాలమానం ప్రకారం 30 సంవత్సరాల దాటిన వారి నుండి బీపీ బారిన పడుతున్నారు. దీని యొక్క ప్రధాన లక్షణాలు తలనొప్పి, దృష్టిలో సమస్యలు, ముక్కు నుండి బ్లీడింగ్ ,శ్వాస ఆడకపోవటం, అలసట, క్రమరహిత హృదయ స్పందన, మూత్రపిండాల పనితీరు క్షీణించటం మొదలైన లక్షణాలలో ఏవైనా కనిపించిన వెంటనే వైద్యులను కలిసి వైద్య సలహాలతో తగిన మందులు వాడటం వలన బీపీని నియంత్రించవచ్చు. బీపీ ఉన్నవారు తరచు చెక్ చేయించుకోవడం, క్రమం తప్పకుండా మందులు వాడటం, వైద్యుని సలహా మేరకు జీవనశైలిలో మార్పులు, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, శారీరక వ్యాయామం చేస్తూ బీపీని నియంత్రించుకోవచ్చు. ముఖ్యంగా ఆహారంలో ఉప్పును బాగా తగ్గించటం, శారీరకంగా చురుగ్గా ఉండటం, దూమపానం, మద్యపానాన్ని మానివేయటం, బరువు ఎక్కువగా ఉంటే తగ్గించుకునే వ్యాయామాలు చేయడం, కూరగాయలు పండ్లు ఎక్కువగా తీసుకోవడం, నడక, ఈత, పరుగు, డాన్స్ మొదలైనటువంటి వ్యాయామాలు చేయడం వలన అధిక రక్తపోటు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖఅధికారి తెలియజేశారు. ఈ సమావేశంలో హాజరైన ప్రతి ఒక్కరికి వైద్యాధికారులు బీపీని పరీక్షించి వారికి తగిన సలహాలను, మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడి వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు, డిపిఎమ్ఓ డాక్టర్ మహేష్,కార్యాలయ ఏవో సురేష్, ఇతర సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అన్నదానం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నంలో శుక్రవారం కురిసిన అకాల వర్షం పురస్కరించుకుని పనులు లేక ఆకలితో ఉన్న కాలేఖాన్ పేట మంచినీళ్ళ కాలువ వార్పులోని ఎస్టీ కాలనీ వాసులకు శుక్రవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పెన్నేరు లతా చంద్ర నరసింహారావు కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబాలకు బిర్యానీ తో కూడిన అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ అడ్వకేట్ లంకిశెట్టి బాలాజీ అన్నారు. ప్రతి ఒక్కరూ మన పరిసార ప్రాంతాల్లో ఉన్న పేదవారి యొక్క ఆకలి నీ చూడాలని వారికి మన వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడూ అందించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. మచిలీపట్నంలోని ఎస్టీ కాలనీలు అభివృద్ధి పరచాలని, ఎక్కడ వేసిన అక్కడ గొంగళి చందాన వారు కలవాలగట్లపై కత్తిరిపాకలతో జీవనం గడుపుతున్నారని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టిని సారించి ఎస్టీలకు నివాస గృహాలు, చదువు,ఇతర కనీస అవసరాలుఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నేరు చంద్ర నరసింహారావు, లతా దేవి,పెన్నేరు సింధు 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ, సాఫ్ట్వేర్ ఇంజనీర్ లంకిశెట్టి నాగ సాయి శ్రావణి, న్యాయవాదిజొన్నలగడ్డ వెంకట నాగరాజు, మాదిరెడ్డి బాబా తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపుపై దృష్టి సారించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో, ఓట్ల లెక్కింపుపై దృష్టి సారించాలని,




అందుకు తగిన ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన మీటింగ్ హాల్లో రిటర్నింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులతో, ఎన్ఐసి, ఎన్ కోర్ బృందాలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీ కృష్ణ విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటినుంచి చేపట్టాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారి పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందిని



నియమించాలన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. కౌంటింగ్ హాలు పక్కనే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు వేరే రూములో టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, జిరాక్స్ మిషన్ తో పాటు రైటింగ్ ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్స్, క్యాలిక్యులేటర్ వంటి మెటీరియల్ సిద్ధం చేయాలని మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారికి సూచించారు. ఓట్ల లెక్కింపు ఫలితాలు రౌండ్ల వారిగా కౌంటింగ్ హాల్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా రూమ్ ల నందు డిస్ప్లే ఏర్పాట్లు చేయాలని ఐటి సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు హాళ్లలో బారికేడింగ్ పనులు చేపట్టాలని, సిబ్బంది పోలింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్ లోనికి ప్రవేశ మార్గాలు, సూచికలు ఏర్పాటు చేయాలని, వాటిని స్వయంగా ప్రాక్టికల్గా పరిశీలిస్తామన్నారు. 26వ తేదీన మరల సమావేశం నిర్వహిస్తామని, మోడల్ ఈవీఎంల ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మోడల్ టేబుల్స్, లెక్కింపు ప్రక్రియ, ఫలితాల ప్రకటన అంశాలన్ని మోడల్ గా స్పందన మీటింగ్ హాల్లో ఏర్పాటు చేయాలని, ప్రాక్టికల్ గా పరిశీలించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బంది, అధికారుల మొబైల్ ఫోన్స్ డిపాజిట్ కౌంటర్ ఒక రూములో ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, బందరు, గుడివాడ, పెనమలూరు రిటర్నింగ్ అధికారులు ఆర్డీఓలు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, అవనిగడ్డ, పామర్రు, పెడన రిటర్నింగ్ అధికారులు బాలసుబ్రమణ్యం, శ్రీదేవి, పి వెంకటరమణ, సర్వే ఏడి మనీషా త్రిపాటి, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా లీకేజీ పనుల పునార్ధరణ

నందిగామ, మే 17, మేజర్ న్యూస్: పురపాలక సంఘ పరిధిలో గల కొత్త మున్నేరు నుండి పట్టణానికి మంచి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్ లైన్ కొత్త మున్నేరు మధిర బ్రిడ్జి వద్ద మేజర్ లీకేజిని వెంటనే రిపేర్ చేసి వాటర్ సప్లై పునరుద్ధించడమైనది అని కమిషనర్ హేమమాలిని తెలిపారు. శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ కీసర ప్రాంతములో గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పెరగడం వలన అదనపు పంపింగ్ చేసి పట్టణములోని అన్ని ప్రాంతములకు నిర్ణీత సమయములో మంచినీటి సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకున్నాము.పైప్ లైన్ లేని ప్రాంతములకు వాటర్ టాంకర్ల ద్వారా మంచి నీరు యదావిధిగా సరఫరా చేయబడును.సదరు పట్టణ ప్రజలు త్రాగు నీటి కొరకు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం. 9493814856 కు సంప్రదించినచో వాటర్ టాంకర్స్ ద్వారా మంచి నీరు సరఫరా చేయబడుతుంది. ప్రజలందరూ కూడా నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు.



